భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

28, నవంబర్ 2026, శనివారం భారత్ సమాచార్

అనారోగ్య సమయంలో అండగా నిలిచిన BRS నాయకులు



భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: మెదడుకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లికి చెందిన వర్రె నర్సమ్మను గ్రామ సర్పంచి డా. చిర్ర యాకాంతం గౌడ్ శనివారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నర్సమ్మ వైద్య ఖర్చులకు అండగా నిలుస్తూ BRS పార్టీ తరపున రూ.12వేల ఆర్థిక సాయం అందజేశారు.

శనివారం గ్రామానికి చెందిన BRS తాజా మాజీ అధ్యక్షుడు బొల్లు మురళీకృష్ణ యాదవ్ తదితర నాయకులతో కలిసి సర్పంచి నర్సమ్మ ఇంటికి వెళ్లారు. ఆమె కుమారులు, BRS యువ నాయకులు వర్రె కుమార్, హరీష్‌లను కలిసి నర్సమ్మ ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు తెలుసుకున్నారు. వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, సరైన సమయానికి మందులు అందించాలని సూచించారు. ఆమె ఆరోగ్యం మెరుగుపడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

నర్సమ్మకు రూ.12వేల ఆర్థిక సాయం

మెదడుకు సంబంధించిన ఆపరేషన్ చేయించుకున్న నర్సమ్మకు BRS పార్టీ తరపున సర్పంచి డా. చిర్ర యాకాంతం గౌడ్ రూ.12వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా నిలుస్తామని, కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. కష్టకాలంలో కార్యకర్తలకు తోడుగా ఉండటమే తమ బాధ్యతని పేర్కొన్నారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు బొమ్మనబోయిన స్వరూప, BRS నాయకులు షేక్ అజీమ్, కారం ప్రశాంత్, పెడుగు యాకయ్య, జెల్ల సోమయ్య, పెడుగు యాదగిరి, వేములకొండ ఉమేష్, తాళ్ల రామిరెడ్డి, బొల్లు రాజేష్, దొంతుల హరీష్, చింతకుంట్ల నాగ మురళి, నర్సమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar